జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
ఆదివారం 20,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 11



## నిర్దేశిత సమయానికి పుష్కర పనుల పూర్తి చేయాలి

- ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** కాళేశ్వరం లో మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం రోజున పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంపు, మరుగుదొడ్ల నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్దకు చేరుకొని ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మే 15 నుండి 26 వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాలకు.. వివరాలు 2లో..

## ప్రణాళికా బద్ధంగా యాసంగి
# పంట కొనుగోలుకు చర్యలు







- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మంత్రి సమీక్ష
- సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలసి సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

- 2లో..

# ఎలక్ట్రిక్ బస్సు ప్రయాణం మాకొద్దు..!




- ఆ బస్సులు ఎక్కాలంటే భయాందోళన చెందుతున్న ప్రయాణికులు..!!
- వరుస ప్రమాదాలతో ప్రయాణికుల్లో ఆందోళన
- దామెర వద్ద ఒక బస్సు, అనంతసాగర్ వద్ద మరో బస్సు ప్రమాదానికి గురి




**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** ఎలక్ట్రిక్ బస్సు ప్రయాణం మాకొద్దు అంటూ.. ప్రయాణికులు ప్రయాణ మార్గాన్ని మార్చుకుంటున్నారు. ఎలక్ట్రికల్ బస్సు ఎక్కాలంటే ప్రయాణికులు భయంతో బెంబేలెత్తి పోతున్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఎలక్ట్రికల్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. అయినప్పటికి మహిళలు ప్రమాదాలతో ఈ ఉచిత ప్రయాణాన్ని వద్దనుకుం టున్నారు. గత రెండు రోజులుగా ఎలక్ట్రిక్ బస్సులు వరుస ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రయాణికులు ఆ బస్సులో ప్రయాణం చేయాలంటే భయాం దోళన చెందు తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు వరుసగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలను ఆర్టీసీ అధికారులు సరైన అంచనా వేయలేక పోతున్నారు. డ్రైవర్లకు సరియైన ట్రైనింగ్ ఇవ్వకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయా..? లేక ఎలక్ట్రిక్ బస్సులు కంట్రోల్ చేయడంలో.. వివరాలు 2లో..

## సభ విజయవంతం కోసం కృషి చేస్తున్న ‘నాగుర్ల’

- అన్నీ తానై.. పోచంపల్లి తో కలిసి ఏర్పాట్లలో నిమగ్నమైన నాగుర్ల



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయడానికి నాగుర్ల వెంకటేశ్వర్లు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రతినిత్యం సభా ప్రాంగణంలో జరిగే పనులను పరిశీలిస్తూ.. తనదైన రీతిలో సలహాలు సూచనలు చేస్తూ.. త్వరిత గతిన పనులు పూర్తి చేయిస్తున్నాడు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి స్థలాన్ని మరియు ఏర్పాట్లను పరిశీలిస్తు.. తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, వరంగల్ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు సభా ప్రాంగణం పరిశీలించడానికి తమ పార్టీ నాయకులు ఎవరు వచ్చినా.. దగ్గరుండి.. ఎంతో ఓపికతో వివరిస్తూ.. గులాబీ బాస్ కు ప్రతి రోజు పురోగతిని చేరవేస్తున్నాడు. శనివారం బిఆర్ఎస్ పార్టీ రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తో కలిసి నాగుర్ల సభా ప్రాంగణంలో పనులను పరిశీలించారు.


## అంగన్వాడీలో పోషణ పక్షం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**దేవరుప్పుల ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం తూర్పు తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం "పోషణ పక్షం" %డ% "గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు ముఖ్యత్వం గురించి తెలియజేస్తూ.. పోషణ పక్షం కార్యక్రమం కింద వివిధ పోషకాహార పదార్థాలను ప్రదర్శించడమే కాకుండా, తల్లిదండ్రులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు వహించాలన్నారు.

## లారీలో ఇరుక్కున్న డ్రైవర్ ని బయటికి తీస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**-ముందు వెళ్తున్న లారీని వెనుక నుండి ఢీ కొట్టిన అధిక లోడు వాహనం**



**వర్ధన్నపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** లారీలో ఇరుక్కున్న డ్రైవర్ ని చాకచక్యంగా బయటికి తీసిన అగ్నిమాపక సిబ్బంది. సిబ్బంది సహాయక చర్యలని అభినంద ంచిన అగ్నిమాపక కేంద్ర అధికారి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్తున్న లారీని వెనుక నుండి వస్తున్న లోడ్ వాహనం ఢీకొనడంతో వెనుక లారీలో ఇరుక్కున్న అరవింద్ అనే డ్రైవర్ని వర్ధన్నపేట అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా బయటికి తీసి 108 వాహనానికి సమాచారం అందించడంతో సకాలంలో 108 వాహనం అందుబాటులోకి రాగా క్షతగాత్రుని అందులో ఎక్కించి వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎమ్ జి ఎమ్ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో లారీలో ఇరుక్కున్న డ్రైవర్ ని బయటకు తీయడంతో డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడని గ్రామ ప్రజలు తెలుపగా విషయం తెలుసుకున్న అగ్నిమాపక కేంద్రాధికారి సిబ్బందిని అభినందించారు...39

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**దేవరుప్పుల ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** ఈ నెల 21వ తేదీన పాలకుర్తిలో నిర్వహించబోయే జాబ్ మేళాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూత్ నాయకులు పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షులు నవీన్ నాయక్ తెలిపారు. కాగా ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. పాసుగంటి కృష్ణ, జోగు కిరణ్, సామ్రాట్, అరుణ్, దేవారాజు, జోగు సుదర్శన్ పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయానికి పుష్కర పనుల పూర్తి చేయాలి

భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున తాత్కాలిక, ,శాశ్వత ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కుమార్, డిపిఓ నారాయణ రావు, ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీ రాజ్ ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచి తంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నా రు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయ వంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యతపై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేం దుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సు ప్రయాణం మాకొద్దు..!!




డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారా..? అనే విషయాన్ని ఆర్టీసీ అధికారులు అంచనా వేయలేకపోతున్నారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఓగులాపూర్ శివారులో శుక్రవారం జాతీయ రహదారి పై టూవీలర్ ను తప్పించబోయి ఎలక్ట్రిక్ బస్సు అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. బస్సులో ప్రయాణిస్తున్న 26 మంది ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళన చెందారు. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి హాని జరగకుండా బయటపడ్డారు. ఎల్కతుర్తి మండలం అనంతసాగర్ వద్ద వరంగల్ - 2 చెందిన ఎలక్ట్రిక్ బస్సు అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ముందు భాగంలో కూర్చుని ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. దీంతో మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడానికి నిరాకరిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా నివారించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన శ్రవణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, ఏప్రిల్ 19 ,ప్రజాజ్యోతి,**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామ పురం గ్రామంలో శనివారంమాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రవణ్ కుమారుడు తాళ్లపెల్లి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తాళ్లపెల్లి రాజు ను ఇంటి వద్ద పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, అశోక్‌స్థానిక తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, పార్టీ ముఖ్య నాయకులు చెడుపాక ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది..!

**-మండల ఇంచార్జి యాకుబ్ అధ్యక్షులు మాధవరెడ్డి**

**సంగెం,ఏప్రిల్19(ప్రజాజ్యోతి):**
కేంద్రప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని,అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి%డ%ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి యాకుబ్ అధ్యక్షులు మాదవరెడ్డి అన్నారు.శనివారం రోజున మండలంలోని లోహిత షాపూర్,పెద్దతండా గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్, కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మ గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాం గానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తామన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు.దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు.రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు,మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు,మహిళా అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య,సమన్వయ కమిటీ సభ్యులు కాగితాల జగన్నాధచారి,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా,కిసాన్ కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, షాపూర్ అధ్యక్షుడు శ్రీనివాస్,వివిధ గ్రామాల నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# సామాన్యుడి ఇంట్లో సన్నబియ్యం అన్నం తిన్న; ఎమ్మెల్యే,ఎంపీ

**నర్సంపేట,ఏప్రిల్19,ప్రజాజ్యోతి**
నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల ముద్దునూరు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ముద్దునూరు గ్రామానికి చెందిన చింత సురేష్-ఇంద్ర ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం తిన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,ఎంపీ పోరిక బలరాం నాయక్ జిల్లా కలెక్టర్,మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఆర్ డిఓ, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయ కులు తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడు తూ. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయమే సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకుఉపయో గపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయ మని,పేద ప్రజలు ఆకలితో బాధపడ కుండా పోషకాహారాన్ని పొందాలన్న దే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలు లో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని,పంపిణీ వ్యవ స్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచిం చారు. రేషన్ కార్డు లబ్ధిదారు లు మాట్లాడు



తూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఇంతకు ముందు కిరాణా దుకాణాల లో సన్న బియ్యం కొనుగోలు చేసేవా రని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహబూ బాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ పోరిక బలరాం నాయక్,వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి జాయింట్ కలెక్టర్, సంధ్య రాణి,నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, పాలాయి శ్రీనివాస్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం...ఆరోగ్యం లక్ష్యం



**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**
అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ అన్నారు. శనివారం మండలంలోని పాకాల 2 అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తూ ఉండాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకునే ఆహారంపై అవగాహన కల్పించారు. పాకాల గ్రామ కార్యదర్శి బయన్న,ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్,టీచర్ భాను,పురశ రాములు ,అంగన్వాడి టీచర్ శ్రీలత,సుకన్య,ఏఎన్ఎం అరుణ,ఆశ వర్కర్లు గాలమ్మ,మహిళా సంఘం అధ్యక్షులు రవళి,భారతి ,పిల్లలు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రజాసంఘాలను అవమానపర్చిన అయ్యోరి యానయ్య

**- ఆదివాసి ప్రజాసంఘాలకు వెంటనే క్షమాపణ చెప్పాలి.**

**- ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్**



**మంగపేట ఏప్రెల్ 19 ప్రజాజ్యోతి:**
ఆదివాసి ప్రజాసంఘాలను అవమానపర్చిన అయ్యోరి యానయ్య ఆదివాసి ప్రజాసంఘాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై అనంతరం మాట్లాడుతూ ఆదివాసి సంఘాల ముసుగులో రాజకీయం చేస్తున్నారు అనే మాట్లాడడం హాస్యాస్పదంగా ఉన్నదని నిత్యం ఆదివాసి సమస్యలపై పోరాడుతూ ఆదివాసి చట్టాలు జీవోలకై నిరంతరం ఉద్యమాలు చేస్తున్న ఆదివాసి సంఘాలను విమర్శించడం సరైనది కాదని వెంటనే ఆదివాసి ప్రజా సంఘాలను రాజకీయ ముసుగులో అనే పదాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆదివాసి ప్రజాసంఘాలు తడాఖా చూపెడతాం అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, సలహాదారులు తోలేం నరసింహారావు, అన్నేబోయిన సమ్మయ్య, కొమరం రవికుమార్, తోలేం సుధాకర్,పాల్గొన్నారు18

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు.

## తాసిల్దార్ శ్రీనివాస్.

**రాయపర్తి, ఏప్రిల్ 19 ,ప్రజా జ్యోతి.**
రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక సమావేశ మందిరంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వచ్చిన భూభారతి చట్టంపై సోమవారం 21.4.25 న భూభారతి చట్టంపై ప్రజలకు ప్రజాప్రతినిధులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ జిల్లాఅధికారులు హాజరు అవుతున్నందున ప్రతి ఒక్కరు కార్యక్రమానికి విచ్చేసి భూభారతి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కోరారు.

## ప్రతి గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలు మేరకు చెన్నారావుపేట మండలం లోని పలు గ్రామాల్లో అమీనాబాద్,పత్తి నాయక్ తండ బాపున గర్,కందిగడ్డ తండ,శంకరం తండ,లింగగిరి,తోపన గడ్డ తండ,సన్నాహాకలు నిర్వహించి వాల్ పోస్టర్లు ఆవిష్కరించి, సమావేశాలు నిర్వహించడం జరిగింది ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి కోరారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల బాధ్యులు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న అన్ని గ్రామ ప్రాంతాల్లో గులాబీ జెండాలు ఎగురవేద్దాంఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మాటలతో కాలం ఎల్లదుస్తున్న కాంగ్రెస్ కు పతనం తప్పదు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఒక్క కేసీఆర్ వలననే సాధ్యం అని అన్నారు 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ 420 వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది అన్నారు,ఈ సమావేశంలో : మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్,మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణ చైతన్య .మండల నాయకులు అనుముల కుమారస్వామి, సొసైటీ చైర్మన్ మురహరి రవి,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,భూక్య శ్రీను,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు పరకాల రాజన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనువాస్,మాలోతు ఈర్య, బాదావత్ ఈర్య,సొసైటీ డైరెక్టర్లు,గ్రామ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**చెన్నారావుపేట ఏప్రిల్19( ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాలో వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులు నవ్య-హరిప్రసాద్ లను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి చెన్నారావపేట మండల అధ్యక్షులు దామెరుప్పల శేఖర్, సీనియర్ నాయకులు సంగెం శంకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చ జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చ అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, ఈదునూరి విజయ్ కుమార్, గుల్లపల్లి రాజు ,హరీష్ ,సుమన్, ఆర్య, ఊమ్లా, దేవేందర్ కుమార్, సన్నిహితులు మరియు పాల్గొన్నారు. 00

## మాది పోరుగల్లు గడ్డ... మేము ఓరుగల్లు బిడ్డలం... పోరాడి సాధించుకుంటాం

**-మేము పోరాడేది మా హక్కుల కోసమే**
**-రాజ్యాంగబద్ధంగా న్యాయం జరిగే వరకు పోరాడుతాం**
**-వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు**





**వరంగల్ సిటీ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**
మాది తెలంగాణ రాష్ట్రం...అందులో పోరాటాలకు గడ్డ అయిన ఓరుగల్లు ముద్దుబిడ్డలం.. పోరాడుతాం.. మా హక్కుల కోసం.. రాజ్యాంగబద్ధంగా పోరాడుతాం.. న్యాయంగా పోరాడుతాం.. అనుకున్నది సాధిస్తాం.. జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించి తీరుతామని వరంగల్ తూర్పు జర్నలిస్టులు ధీమా వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ సాధనకై దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ లోని గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు నిర్వహించిన నిరాహార దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు పలువురు రాజకీయ, సామాజిక మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు తాము కూడా పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. తూర్పు జర్నలిస్టులో ఏళ్ల తరబడి ఎదురు చూడడం తప్ప ఇంతవరకు ఏ ఒక్క జర్నలిస్టుకు ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఎలక్షన్లు వచ్చిన ప్రతిసారి జర్నలిస్టులందరికీ ఇండ్లు, స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం ఎలక్షన్ల తర్వాత అధికారం చేపట్టిన పిదప హామీని తుంగలో తొక్కడం పరిపాటిగా మారిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా శాంతియుత రీతిలో గత ఆరు రోజులుగా జర్నలిస్టులంతా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ అధికార ప్రభుత్వానికి కనీసం చలనం కలగడం లేదని అన్నారు. ఇకనైనా జర్నలిస్టుల కు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేదంటే రాబోయే రోజుల్లో ఈ దీక్షను మరింత ఉధృతం రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులందరినీ ఏకం చేస్తామని తెలిపారు. ఇట్టి దీక్షలో సుమారు వందమంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జాన్ పాక లో ఎక్సయిజ్ దాడులు 500 లీటర్ల షుగర్ పానకం ధ్వంసం.. ఇద్దరిపై కేసు నమోదు..



**వరంగల్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**
గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం పరకాల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని వరంగల్ జాన్ పాక శివారులో దాడులు నిర్వహించి గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన (500) లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేసి, (5) లీటర్ల గుడుంబా, (25) కేజీల షుగర్ ను ఎక్సయిజ్ స్వాధీనం చేసుకున్నారు. బాదావత్ శ్రీను,బానోత్ సురేష్ ల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో సీఐ పి. తాతాజీ, ఎస్సై వై. జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, రవీందర్, సమ్మయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు



**నర్సంపేట,ఏప్రిల్19,ప్రజాజ్యోతి**
నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్,జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు. గ్రామాల్లో వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్,ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారు . పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నాం. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చాం. ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారు. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు . అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో ఉమారాణి, దుగ్గొండి మండల ప్రత్యేక అధికారి(జిల్లా ఉద్యానవన అధికారి) సంగీతలక్ష్మీ, వ్యవసాయ శాఖ ఏడీ దామోదర్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, దుగ్గొండి మండల అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**-మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్.**



**పరకాల, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి.**
అర్హత కలిగిన నిరుపేదలనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు ఎంపిక చేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఇండ్ల మంజూరు కొరకు ఎంపిక చేయడం, గృహ నిర్మాణం చేపట్టడం పై యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా అర్హత కలిగిన నిరుపేదలనే ఎంపిక చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గంగమ్మ తల్లి జాతర షురూ..


**-కోరిన కోర్కెలు తీర్చే తల్లి గంగాభవాని**
**-తానంచర్లలో నేటి నుంచి జాతర ప్రారంభం**
**-మూడు ఉమ్మడి జిల్లాల నుంచి పోటెత్తనున్న భక్తులు**
**-ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు**



**మరిపెడ,ఏప్రిల్19(ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం తానంచర్ల గ్రామశివారుపాలేరు నది వాగు ఒడ్డున స్వయంభుగా వెలసిన గంగాభవాని అమ్మవారు ఎంతో ప్రసిద్ధి.ప్రస్తుత మహబూబాబాద్, ఖమ్మం,సూర్యాపేట జిల్లా సరిహద్దు ప్రాంతమైన మరిపెడ మండలంలో ఈ గంగాభవాని ఆలయం కొలువై ఉంది. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా ఇక్కడి జాతర పూర్వం నుంచి ఎంతో ప్రసిద్ధి గావించడంతో ఉమ్మడి జిల్లాలైన వరంగల్,నల్లగొండ,ఖమ్మం నుంచి వేలాది మంది భక్తులు హాజరై తమ భక్తని చాటుకుంటారు. కులమతాలకు అతీతంగా భక్తులు పెద్దసంఖ్యలో ఇక్కడి జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారు. ఈనెల20 నుంచి 23 వరకు మూడు రోజులు జరిగే ఈ గ్రామ దేవత జాతరకు వివిధ వాహనాల్లో వచ్చి వారి కోరికలు తీర్చుకొని వెళ్తారు. భక్తుల రాక కోసం ఎదురు చూస్తున్న అమ్మ వారి ఆలయాన్ని అన్ని హంగులతో ఆలయంముచ్చటగా ముస్తాబైంది.

**- ఆలయ పూర్వ చరిత్ర**
మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం తానంచర్ల గ్రామ భూస్వామి రామసహాయం రాఘవరెడ్డి వ్యవసాయ క్షేత్రం లో స్వయంభుగా వెలిసిన గంగాభవాని అమ్మవారు రాఘవరెడ్డి కలలో కనిపించి తనకు పూజలు చేయాలని ఆదేశించి ంది. రాఘవరెడ్డి తన యాదవ మిత్రులతో కలిసి వెళ్లి కలలో వచ్చి స్థలంలోని దట్టమైన అటవీని తొలగించి చూడగా ఆశ్చర్యానికి గురయ్యారు. యావత్ భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా అతిపెద్దదైన 'ఏకశిల శివలింగాకారం' ఓ రాతి శిలకు అమ్మవారి విగ్రహం దర్శనమిచ్చింది. అప్పటి నుంచి నేటి వం-కు రాఘునరెడ్డి కుటుంబీకు లు ధర్మకర్తలుగా, యాదవులు పూజారులుగా ఉంటూ ప్రతి ఏటా అమ్మవారికి జాతర నిర్వహిస్తూ, మరో పక్క ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు. అమ్మవారిని దర్శించుకంటే కోరిన కోర్కెలు తీర్చు అమ్మవారిగా ఎంతో ప్రసిద్ధి గావించింది. సంతానం లేని వారికి తప్పనిసరిగా సంతాన ప్రాప్తి కలుగుతుందని, పాడిపంటలు, కుటుంబ సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

**- భక్తులకు సకల సౌకర్యాలు**
తానచంర్ల శివారు పాలేరు నది ఒడ్డున ఉన్నే గంగమ్మ జాతరకు వచ్చే భక్తుల సకల సౌకర్యాలు ధర్మకర్తలు కల్పించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఆలయ ప్రాంగణంలో ఐదు చేతి పంపులు,ఓ హౌజ్, రెండు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి తాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. ఎండలు తీవ్రతరం అయినందున చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆలయ ధర్మకర్తలు రామసహాయం సత్యనారాయణరెడ్డి సూచించారు.



# గ్రామ సమైఖ్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ఆత్మకూరు, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**
ఆత్మకూరు మండలంలో గ్రామ సమైఖ్య సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. శనివారం ఆత్మకూర్ మండలంలో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. అగ్రంపాడు శ్రీ వెంకటేశ్వర గ్రామైక్య సంఘం, కటాక్షపూర్ సాయి శివ గ్రామైక్య సంఘం, బ్రాహ్మణపల్లి వెన్నెల గ్రామైక్య సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించినారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జయపాల్ రెడ్డి, ఎండి గఫూర్, బోరిగం స్వామి, అగ్రంపాడు జాతర చైర్మన్ రమేష్, ఏఎంసీ మార్కెట్ కమిటీ సభ్యులు కాడబోయిన రమేష్, పిట్టల రాజేందర్, నవ్వీర్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, అగ్రంపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలియా, కామారం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, కామారం మాజీ సర్పంచులు జన్ను సుధాకర్, సాంబ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగమూర్తి, మొగిలి, మంత్రి రవి, అలువాల రవి, తాళ్ల కిరణ్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి.**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసరబోయిన శ్రీనివాస్ యాదవ్ మామగారైన వల్లపు వెంకన్న శనివారం రంగాపురం గ్రామంలో మరణించగా ,అక్కడికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,పార్థివ దేహానికి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండి నయీమ్,కోతి వీరన్న,రాంబాబు, రాజన్న,రాజు,పాల్గొన్నారు.

# సోనియా. రాహుల్ గాంధీ పై ఇ డి కేసులను వెంటనే ఎత్తివేయాలి

**-వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి**



**చెన్నారావుపేట ఏప్రిల్19 (ప్రజా జ్యోతి)**
నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా రాహుల్ గాంధీ పై ఇ డి తప్పుడు కేసు చేసిందని వెంటనే కేసులను ఎత్తివేయాలని. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మం డల కేంద్రంలో శనివారం ఆయన విలేకరు లతో మాట్లాడారు మోడీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ దృష్టి కోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీ లాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల ఆమలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆవెూదంతో కాంగ్రెస్ రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక ఇ డి చార్జి షీట్ లో కాంగ్రెస్ అగ్ర నేతల సోనియా రాహుల్ పేర్లను మోడీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు నేషనల్ హెరాల్డ్ కేసుల్లో సోనియా రాహుల్ గాంధీ చార్జిషీట్ లో నమోదు చేయడాని. మొగిలి వెంకట్ రెడ్డి. తీవ్రంగా ఖండించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి బియ్యం ,నూనె ,నిత్యవసరాలు పంపిణీ



**రాయపర్తి ,ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోఇటీవల వివిధ కారణాల వల్ల మరణించిన పిట్టల వెంకటయ్య, బూడిద రాజు, గంగారపు వెంకన్న కుటుంబలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ స్థానిక తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చిల్వేర్ సాయి గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, కోలా సంపత్, అశోక్స్థానిక పార్టీ ముఖ్య నాయకులు కత్తి సోమన్న, ముద్రబోయిన శ్రీనివాస్, బూడిద యాకయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

**- కొత్తగూడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య**

**కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి**



ములుగు జిల్లాలో జరిగిన చిన్నారి మృత్యువుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపిన మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క .ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యమైతే తప్పుకుండా కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని మంత్రి సీతక్క స్పందిస్తూ హామీ ఇవ్వడం జరిగింది కావాలనే బిఅర్ఎస్ పార్టీ నాయకులు కుట్ర రాజకీయాలు ప్రేరేపిస్తూ రాజకీయ లబ్దికోసం బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. మంత్రి సీతక్క ను సీతమ్మ అంటున్నావు నైతిక విలువలు తెలియని బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ది కోసం చిన్నారి మరణాన్ని రాజకీయం చేస్తున్నారు.మంత్రి సీతక్క చిన్నారి మృతి పైన కమిటీ వేసి విచారణ చేపడుతున్నారు ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి సీతక్క,కరోనా కష్ట కాలంలో ప్రజల ప్రాణాల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని గొప్ప వ్యక్తి సీతక్కధరణి పోర్టల్ దగ పైన, భూభారతి తీసుకురావడం తో బిఆర్ఎస్ పార్టీ నాయ కులు జిర్ణించుకోలేకపోతున్నారు. సభలతో ఆడంబరాలు చేసేది మేము కాదు రజా తోత్సవ సభలంటూ మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆడంబరాలు చేస్తున్నారు మంత్రి సీతక్క పైన నిరాధారణమైన ఆరోపణలు మానుకోవాలని వారు హెచ్చరించారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యగోపాల్ నాయక్

**చెన్నారావుపేట ఏప్రిల్19( ప్రజా జ్యోతి)**



చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పెద్దమ గుడికి సుమారు 5 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి లింగగిరి గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ మండల నాయకులు భూమి పూజ చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు చిందం కుమార్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ సర్పంచ్ లు భాస్కర్ చంద్రయ్య గణేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్ధేన రమేష్ తప్పేట రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ యు వజన కాంగ్రెస్ నాయకుడు మాధారపు చరణ్ కుమార్ ,వెంకన్న అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ చీకటి చిన్న రాజు భూక్య శ్రీనివాస్ సప్పిడి సాగర్ నరేష్ ప్రభాకర్ అశోక్ రాంచంద్రు శ్రీను సాల్మోన్ వెంకన్న ప్రణయ్ అశోక్ రాంచంద్రు దాసరి చిన్న కట్టయ్య రాకం శ్రీను సంపత్ రాకేష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయటం అప్రజాస్వామ్యం

### సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు మూర్తి




**పాలకుర్తి ఏప్రిల్ 19/ప్రజా జ్యోతి /**
భారత దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడం అప్రజాస్వామ్యంని సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు ఎన్ మూర్తి అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశనికి జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, రాష్ట్ర కమిటీ సభ్యులు,ఎన్ మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ పేరుతో ప్రజలపై యుద్ధం చేస్తుందని, భారత రాజ్యాం గం కల్పించిన హక్కులను కాల రాయడం ఆ ప్రజాస్వామ్యమన్నారు. ఫాసిస్టు ప్రభుత్వం ఆఖరి యుద్ధం అంటూ మావోయిస్టులను ఏరి వేస్తామంటూ అమాయక ఆదివాసి ప్రజలను, అణగారిన జనాలను చంపేస్తుందని అన్నారు. 2026 కల్లా అంతం చేస్తామని హోం మంత్రి అమిత్ షా ప్రకటించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఆదివాసీలను చంపడం కోసం కేంద్రబలగాలను వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. చర్చలు జరిపేందుకు మావోయిస్టు పార్టీ సిద్ధప డిందని, వారితో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంలో అంతర్యాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని అన్నారు. బూటకపు ఎన్కౌంటర్లను ఆపివేయాలని, కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు, అక్కినపల్లి యాదగిరి, మారపల్లి మల్లేష్, అనంతోజు రజిత, ఖజా మొహినోద్దీన్, ఇందూరు రాజయ్య తదితరులు పాల్గొన్నారు. 24

## ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి

### నిబంధన మేరకే ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టాం కూడా అధికారులు మౌఖికంగా అనుమతులు జారీ చేశారు తనకు న్యాయం చేయాలని అయినవోలు తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన బాధితుడు రమేష్



**ఐనవోలు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంతిని గ్రామంలోని తాను కొనుగోలు చేసిన భూమి లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని శనివారం అయినవోలు తాసిల్దార్ విక్రమ్ కుమార్ ను కలిసి బాధితుడు మెరుగు రమేష్ వినతి పత్రం అందజేశారు. గత కొంతకాలంగా పంతిని గ్రామంలోని 323. 322 సర్వే నెంబర్లలో గల భూ వివాదాన్ని తొందరగా పరిష్కరించాలని అధికారులు వెంటనే స్పందించి రెండు సర్వే నెంబర్ల సరిహద్దులు నిర్ణయించి సమస్యను పరిష్కరించాలని మేరుగు రమేష్ కోరారు. శనివారం ఆయన అయినవోలు తాసిల్దార్ ను కలిసి పూర్తి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు 323 సర్వే నెంబర్ లో నూతనంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు లక్షలు ఖర్చుపెట్టి అన్ని ప్రభుత్వ ఆఫీసుల నుంచి మాన్యువల్ గా పర్మిషన్ తీసుకున్నామని నిర్మాణాన్ని చేపట్టకుండా కొంతమంది అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. పర్మిషన్ కోసం కుడా అధికారులను కలిసినప్పటికీ వారు కార్యాలయంలో సిస్టం పనిచేయడం లేదని అందుకే మౌఖికంగా రాసి ఇచ్చారని అది సాకుగా చూపి ఇప్పుడు మాకు ఆర్డర్స్ లేవన్న కారణంతో నిర్మాణం ఆపాలని చెప్పి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. తన వద్ద ఉన్న ఆధారాలను చూపించడానికి మండల ఎంపీఓ ఆఫీస్ కి వెళ్తే కనీసం తన వాదన వినిపించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వానికి తాను టాక్సు కట్టానని అయినా అధికారుల నిర్లక్ష్యం వల్ల నా ఫంక్షన్ హాల్ నిర్మాణం కొనసాగకుండా ఆగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించి పూర్తి ఆధారాలతో త్వరలోనే ఉన్నతాధికారులను కలిసి వివరణలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు...

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య

### ప్రధానోపాధ్యాయులు నరసింహారావు

**రాయపర్తి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి.**
నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా గట్టికల్ గ్రామపంచాయితీ ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రావు గ్రామస్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థుల సమక్షంలో బడిబాట బ్యానర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహ రావు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన ఉచిత విద్య అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి పట్టుగొమ్మలని, ఊరి బడిని కాపాడుకోవడం ద్వారా గ్రామ అభ్యున్న తికి బాటలు వేసుకోవాలని గ్రామస్థులను కోరారు. కృత్యాధార బోధన చేయడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత వెల్లివిరుస్తుందని, అందుకు పాఠశాల ఉపాధ్యాయులందరం కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే పాఠశాలలో వివిధ సందర్భాల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచే విధంగా క్విజ్ నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నామన్నారు. బడి ఈడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్య, గ్రామ సెక్రటరీ సుమలత, ఉపాధ్యాయులు కరుణాకర్, కుమారస్వామి, శ్రీనివాస్, మేరీ రోజ్ లీనా, కృష్ణవేణి, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, సంతోష్, నాగరాజు, దర్గయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**దామెర, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):**
అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం దామెర పోలీసులు పట్టుకున్నారు. శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్, దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో దామెర ఎస్సై కొంక అశోక్ వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో రెండు ఆటోలు పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకోనీ, చూడగా అందులో ప్రభుత్వ ప్రజా పంపిణీ బియ్యం కలిగి ఉన్నారు. వెంటనే వారిని విచారించగా హాసన్ పర్తి మండలం జయగిరి కి చెందిన వల్లెపు జంపయ్య, సాయిలు లు దామెర లోని పలువురు లబ్ధిదారుల నుంచి దొడ్డు బియ్యాన్ని కొనుగోలు చేసి హనుమకొండకు తీసుకెళ్తున్నామని తెలిపారు. దీంతో వెంటనే వారితో పాటు రెండు ఆటోలను, 4 క్వింటాళ్ల 50 కిలోల రేషన్ దొడ్డు బియ్యంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# సీతంపేటలో చలివేంద్రం ఏర్పాటు

**హసన్ పర్తి, ఏప్రిల్-19(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామం లో ఈరోజు జన వికాస మరియు దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం దాతగా ఎండి సలీమా తన భర్త ఎండి యాకూబ్ ఆలీ జ్ఞాపకార్థంగా గ్రామంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి హరిత హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వారు సీతంపేట గ్రామంలో పలు కార్యక్రమాలు చేస్తూ దాతలను కలిసి వేసవికాలంలో గ్రామస్తులకు గాని, ప్రయాణికులకు గాని, చల్లని మంచినీళ్లు త్రాగించాలనే ఉద్దేశంతో దాతలను మోటివేషన్ చేసి దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా బాగుందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన ఎండి సలీమాను అభినందించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు దాన గుణాన్ని చాటుకోవాలని, మానవసేవే మాధవసేవ పది మందికి సేవ చేసినప్పుడు దేవుడు మన కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేస్తాడని, కనుక ప్రతి ఒక్కరం ఏదో రకంగా సమాజానికి చేసే విధంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస మండల కోఆర్డినేటర్లు అలువాల శోభ, పుల్ల పద్మ, గుర్రమహేశ్వరి, ఆశా వర్కర్లు నదునూరి రజిత, మంత్రి రమ, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, ఆదిరెడ్డి, గ్రామ కారోబార్ రవీందర్, గిన్నారపు రవి, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు

**- సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**- మంథని రవితేజ యువసేన మండల అధ్యక్షులు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలను యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ ఆధ్వర్యంలో సామాజిక ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ మాట్లాడుతూ ఈ మండలం లో సామజిక ఉద్యమాలు అన్యాయం పై పోరాటాలు ప్రశించే తత్వం ఉద్యమం లో చురుకైన పాత్ర పోషిస్తూ బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షులుగా ఉన్న తరుణం లో వర్గీకరణ రావడం అలాగే ఎంతటి సమస్య అయినా వెను దిరుగకుంట పోరాట స్ఫూర్తి ఉన్న నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, మాజీ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తూటి చెర్ల దుర్గయ్య, సీనియర్ నాయకులు లింగాల సమ్మయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట్ల రాము, చింతకుంట్ల సాయి, కోలుగురి శ్రీకాంత్, లింగాల కోటయ్య మరియుపాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటుచేసిన మట్వాడ పోలీసులు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మట్వాడ పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. శనివారం నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్ ఎదురుగా చలివేంద్రము మరియు మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఏసిపి మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ఇట్టి చలివేంద్రాన్నిఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాదచారులు, వాహన దారులు ఇట్టి చాలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మట్వాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్ఐ విఠల్, మరియు స్థానికులు తోట పూర్ణ చందర్ రావు, పాల్గొన్నారు.

# పులి రాజశేఖర్ చేదోడుగా... గట్ల రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం..!

**-వాట్సాప్ గ్రూప్ ద్వారా వచ్చిన రూ.81,000/-లను మృతుని కుటుంబ సభ్యులకు అందజేసిన గ్రామస్తులు**



**సంగెం,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** ఇటీవల గుండెపోటుతో హఠాత్తుగా సంగెం గ్రామానికి చెందిన గట్ల రమేష్ అకాస్మికంగా మరణించడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆ పేద కుటుంబానికి నిలువ నీడ లేదు ఆర్థికంగా వెనుకబడి ఉందని తెలుసుకుని వాట్సాప్ గ్రూప్ ద్వారా పులి రాజశేఖర్,తన స్నేహితుడు గునిగంటి శ్రీనివాస్ వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం చేయాలని విన్నవించుకోక గ్రామాల్లో,స్నేహితులు దాతల సహకారంతో విరాళాలు సేకరించి అందరు పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం 81,000/- రూపాయలు సేకరించి మృతుడు భార్య అనిత ఇద్దరి కూతుర్ల చేతిలో మొత్తం డబ్బులు శనివారం రోజున అందజేయడం జరిగింది. అనంతరం పులి రాజశేఖర్,గునుగంటి శ్రీనివాస్ ను గ్రామంలో ఉన్న ప్రజలు,వారి స్నేహితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పులి రాజశేఖర్,గునుగంటి శ్రీనివాస్,మునుగుంట్ల శ్రీనివాస్,పులి వీరస్వామి,కోడూరు సదయ్య,ఆగపాటి రాజు,గుండేటి కుమారస్వామి, మిత్రులు తదితరులు పాల్గొన్నారు30

# ఘనంగా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే వేడుకలు..

**ఆట పాటలతో సందడి చేసిన విద్యార్థులు మంచి విద్య అందించడమే గోల్డెన్ స్కూల్ లక్ష్యం..**

**స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ అన్యువల్ డే (సెలబ్రేషన్) వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల యాజమాన్యం మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు డ్యాన్స్ లతో సందడి చేశారు స్కూల్ కరస్పాండెంట్ కందుకూరి కార్తీక్ మాట్లాడుతూ. గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉందని విద్యార్థు లకు బోధించే విద్య మొదటి దశలోని తీర్చిదిద్ది ఉన్నతమైన చదువుల వైపు మళ్లించ డమే మా గోల్డెన్ స్మైల్ ప్లే స్కూల్ లక్ష్యం అని తెలిపారు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ సుంకనపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. విద్యార్థులను అన్ని రంగాల్లో వారి భవిష్యత్తును ఉన్నతమైన శిఖరాలుగా నిర్మించుకోవడానికి బాటలు వేయడమే నా స్కూల్ యొక్క ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఐశ్వర్య అంకిత స్రవంతి చందన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .




# పౌష్టికారంతోనే తల్లి బిడ్డల్లో సరైన ఎదుగుదల

**-ఆయుష్ మండల వైద్యాధికారిని డా. గజవెల్లి ఉషారాణి**




**రాయపర్తి, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి** పౌష్టికాహారం వినియోగంతోనే తల్లి బిడ్డల్లో సరైన ఎదుగుదల సాధ్యమవుతుందని ఆయుష్ మండల వైద్యాధికారిని డా. గజవెల్లి ఉషారాణి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నేతృత్వంలో ఆయుష్ అవేర్నెస్, పోషణ్ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మాతా శిశు సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం బాలింతలు గర్భిణీలు కిశోర బాలికలకు ఆయుష్ శాఖ సాధ్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేసి యోగ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీలక్ష్మి, విష్ణు, కల్పన, ఏఎన్ఎం వనిత, అంగన్వాడి టీచర్లు వీధ చంద్రకళ, గారే కవిత, ఆశా వర్కర్లు రాజేశ్వరి, రజిత, రజియా, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల మల్లన జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దేవరుప్పుల ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):-** దేవరుప్పుల గ్రామంలో ఉప్పల మల్లన, కాటమయ్య జాతర, బొడ్రాయి పండుగలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా వారికి పంచముకి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి అని సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు చాలా అవసరం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తాటి ముంజల్లో ఎన్నో పోషకాలు

**టేకుమట్ల ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** ఎండాకాలంలో మాత్రమే తాటి ముంజలు దొరుకుతాయి వేసవికాలంలో పండుదాడు తాటి చెట్టుకు కాసే కాయలు తాటి ముంజలులో పోషకాలు ఎన్నో ఉంటాయి. మండు టెండల నుండి ఉపశమనాన్ని కలిగించే దివ్య ఔషధం ప్రకృతి వరప్రసాదంగా మారి ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి తాటి ముంజలతో ఎన్నో లాభాలు ఉన్నాయి ఇవి శరీర ఉష్ణోగ్రతను తగ్గించి



శరీరాన్ని చల్లబరుస్తాయి తాటి ముంజలలో నీటి శాతం ఎక్కువ ఉండి వేసవిలో వడదెబ్బ తగలకుండా చేస్తాయి జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గిస్తాయి వీటిని తినడం వలన తిన్న ఆహారం సక్రమంగా జీర్ణమై గ్యాస్ ఎసిడిటీ ఉదర సంబంధిత సమస్యలు తగ్గుతాయి ఎండ తీవ్రతతో వచ్చే వికారం వాంతులు తలనొప్పి చికెన్ ఫాక్స్ నివారించి శరీరాన్ని చల్లబరుస్తుంది వీటిలో అధిక శాతం నీరు వలన శరీరం బిహైడ్రేషన్ బారిన పడకుండా శరీరానికి చలువను అందిస్తుంది బ్రెస్ట్ క్యాన్సర్,రక్తపోటు రాకుండా నివారిస్తుంది. ప్రతి ఒక్కరు తాటి ముంజలు అంటే చాలా ఇష్టపడుతారు.

## 21న జరిగే ఉద్యమకారుల ప్లీనరీని జయప్రదం చేద్దాం

**-జిల్లా అధ్యక్షుడు మురహరి బిక్షపతి**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఈనెల 21 సోమవారం సికింద్రాబాద్ జిహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సదస్సులో ములుగు జిల్లా ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు మురహరి బిక్షపతి కోరారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఉద్యమ కారులను గుర్తించి వారికి సమున్నత స్థానం కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, 250 గజాల స్థలం,పింఛన్ తదితర సౌకర్యాలు ఇస్తామని చెప్పారని తెలిపారు. నేటికి ఏడాదిన్నర గడిచినా హామీలు నెరవేరలేదని అన్నారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ లో రాష్ట్రస్థాయి ప్రతినిధుల సదస్సు నిర్వహించనున్నట్లు బిక్షపతి తెలిపారు. ఈ సదస్సుకు ఉద్యమంలో సంబంధం ఉన్న అన్ని పార్టీలలో ఉన్న ప్రజా ప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ ప్లీనరీ ద్వారా ప్రభుత్వాన్ని హామీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు..

# ఆరిన ధాన్యానికి వెంటనే తూకాలు పూర్తి చేయాలి

**తొర్రూరు, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి ).** తొర్రూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యాన్ని వెంటనే తూకాలు ప్రారంభించాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని తొర్రూరులోని వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యాన్ని గత 15 రోజులుగా ఆరబెట్టుకున్న రైతులు తూకాలు జరగటం లేదని ఆవేదనతో ఉన్నారని అన్నారు. అకాల వర్షాలతో ఆరిన వరి ధాన్యం ఎప్పుడు తడుస్తుందోనని ఆవేదనతో ఉన్న రైతాంగపు ధాన్యం యుద్ధ ప్రాతిపదికగా తూకాలు చేయాలని ఆయన కోరారు. ఒకవైపు ప్రకృతి విలయతాండవ%శీ% చేస్తూ భారీ వర్షాలు వడగలువులతో వరి మొక్కజొన్న మిర్చి పత్తి మామిడి కూరగాయల తోటలను అపార నష్టం కలిగిస్తుందని అన్నారు. అలా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 25 వేల నష్టపరిహారం ఇవ్వాలని రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రవి డిమాండ్ చేశారు. వ్యవసాయ . ప్రస్తుతం జిల్లాలో 173 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం చెబుతుందని ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాలలో తూకాలు ఎందుకు చేయటం లేదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతులకు నీడ,మంచినీరు, కరెంటు సౌకర్యం బార్దాన్ అందుబాటులో ఉంచాలని అన్నారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అక్కడ ఆరబోసిన ధాన్యాన్ని వెంటనే తూకాలు జరిపి ఆ రైతుల ఆవేదనను తగ్గించాలని రవి డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్



తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ లో పంటల కొలుగోళ్ళు జరుపటానికి పాలకమండలి, అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర సూరి,టియుసిఐ జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య, రామూర్తి,శాంత విజయ, మంజుల, సరోజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 26

# గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తెలంగాణ ప్రగతి-శీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్

**కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్రంలోని 92,000 మంది గ్రామపంచాయతీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 చట్టాలను వెంటనే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు సమాన పనికి సమాన వేతనం అనే పద్ధతిలో సిబ్బంది వేతనాలను పెంచాలని ఆయన కోరారు. ప్రతినెల ఒకటో తారీకు నాడే వేతనాలు సిబ్బందికి అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.





లేనియెడల అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 24వ తారీఖున టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు తదితర సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే సదస్సుకు గ్రామపంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరరు ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక....తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొత్తగూడ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా మిడతపల్లి రవి, ఉపాధ్యక్షులుగా చింత యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా చిరబోయిన కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా ల్యాదల్ల రాకేష్, కోశాధికారిగా కత్తి సాగర్, కార్యవర్గ సభ్యులుగా కవిత చింత సంజీవ, పాష, చిరబోయిన రవి, ఎర్ర రామచందర్ ,మిడితపల్లి మహేష్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ల్యాదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరికి తరలిరండి

**- ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి చంటి భద్రయ్య**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ఈనెల 21న సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరికి ములుగు జిల్లాలోని ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీకి చెందిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంటి భద్రయ్య మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని ఉద్యమకారులు అందరు తప్పనిసరిగా ప్లీనరీకి హాజరుకావాలని కోరారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్లీనరి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపుకార్డు,250 గజాల ఇంటి స్థలం,25 వేలు పింఛను,బస్ పాస్,ట్రెయిన్ పాస్,సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి,సీనియర్ ఉద్యమకారులు కొండి రమేష్,నర్ర భద్రయ్య,జాజా నర్సింహులు,చిగురు దేవేందర్,అన్న సాంబయ్య, రెడ్డి,సంధ్యా రెడ్డి,యాస పూలమ్మ,యాస కమలమ్మ, సామ సరోజన,యేనాల ఉపేంద్ర,సామ సమ్మక్క, రేగుల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలి

**ములుగు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి బడే నాగజ్యోతి**



**కొత్తగూడ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ అధ్యక్షతన మండల కేంద్రం లో నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన హను మ కొండ జిల్లా ఎలుకతుర్తి లో జరిగే రజతోత్సవ సభ సన్నాహక సమావేశనికి కొత్తగూడ .గంగారం మండలాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించి సభను విజయవంతం చేయాలనివాల్ పోస్ట ర్ లు ఆవిష్కరించి ఉమ్మడి మండలాల ముఖ్య నాయ కులతో సమావేశం నిర్వహించినములుగు జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి బడే నాగజ్యోతి రెండు మండలాల నుండి రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తల ను తంలించాలని బడే నాగజ్యోతి కోరారు. కొత్తగూడ గంగారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు,పాల్గొన్నారు.

# మానవత్వం మరుస్తున్న చిరు చిట్టి వ్యాపారస్థులు



**మితిమీరిన వడ్డీలతో సామాన్య ప్రజలపై భారం**
**చిట్టీ చెల్లిస్తారా? చస్తారా?**
**చావే శరణ్యం అంటున్న పేద ప్రజలు**

**వర్ధన్నపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** రోజు రోజుకి చిరు చిట్టి వ్యాపారస్థుల వ్యాపారాలకి అడ్డు అదుపులేకుండా పోతుంది. వర్ధన్నపేట మండలంలోని గ్రామాలని కేంద్రంగా ఎంచుకుని చిరు చిట్టి వ్యాపారస్తులు అక్రమ వడ్డీలతో మితిమీరి పోతున్నారు. సామాన్య ప్రజలకి అవసరానికి మించి ఆర్థిక సహాయం చేసి సకాలంలో డబ్బులు అందక పోవడంతో వారి అసభ్య పదజాలంతో విసిగేత్తి పోయిన జనం మరణమే శరణ్యం అంటున్న సంఘటన నెలకొంది. గతంలో ఇటువంటి అక్రమ చిట్టి వ్యాపారస్థుల వడ్డీల వల్ల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ప్రభుత్వం చొరవ తీసుకుని చిట్టి వ్యాపారస్థులకి హుకుం జారీ చేశారు. అటువంటి సంఘటనలు మరువక ముందే మళ్ళీ చిట్టి వ్యాపారస్థులు చెలరేగి పోయి అధిక వడ్డీలతో పేద బీద ప్రజల పై అధిక వడ్డీ మోపుతూ, సకాలంలో డబ్బులు చెల్లిస్తారా? చస్తారా? అంటూ రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టం వచ్చిన టైమ్ లో ఇండ్లలోకి వచ్చి అసభ్య పదజాలం వాడుతున్నారని, వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రజలు ఆవేదన వెళ్ళబోస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి అక్రమ వడ్డీ వ్యాపారస్థులపై చర్యలు తీయనుకోవాలని కోరుతున్న వివిధ గ్రామాల ప్రజలు...

# క్రీస్తు మార్గం అనుసరణీయం

**క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్'**

**మహబూబాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**
ప్రపంచానికి శాంతి, సమానత్వాన్ని ప్రకటించిన ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని నిర్వాహకులు జన్ను మహేందర్, చాగంటి కరుణాకర్ అన్నారు. జిల్లా ఆల్ పాస్టర్ ఫెలోషిప్, మహబూబాబాద్ క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని ఏసుక్రీస్తు సిలువ మరణ పునరుత్తానాల సందేశాన్ని ప్రకటించే గొప్ప కార్యక్రమం 'రన్ ఫర్ జీసస్' అని తెలిపారు. ఈ లోక మానవాళి కోసం సిలువపై మరణించి తిరిగి లేస్తాను అని చెప్పిన విధంగా ఏసు పునరుత్థారణ పొందడంతో ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సమాజం ఈస్టర్ గుడ్ ఫ్రైడే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే మానవతను చాటిచెప్పిన మహనీయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు. ఈస్టర్ పండుగకు ముందు రోజు వన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మహబూబాబా ాద్ జిల్లా అన్ని పాస్టర్ ఫెలోషిప్ల బాధ్యులు మరియు మహబూబా క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ బాధ్యులు




ఆర్సిఎం ఫాదర్స్ సైమన్ పీటర్, శంకర్ పాల్, సంపత్, మోజెస్, మంగీలాల్, జాన్ విక్టర్, వినోద్, ఏసు పాదం, లివింగ్ వాటర్, ఇజ్రాయిల్, అనుదీప్, సామెల్, బుచ్చన్న మైసూర్, జాన్ నాయక్, కృపాకర్, సుధాకర్, రిటైర్డ్ ఎంఈఓ వివేకానంద, పత్తి పాల్, పండరినాథ్ ,గణేష్, నాగరాజు గుండెపాక, కరుణాకర్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# లచ్చయ్యను పరామర్శించిన రఘువీరా రెడ్డి



**మరిపెడ,ఏప్రిల్19 (ప్రజా జ్యోతి)**
ఈనెల తొమ్మిదో తేదీ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు జిన్న లచ్చయ్య త్వరగా కోలుకోవాలని మరిపెడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి ఆకాంక్షించారు. శనివారం మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను రఘువీరారెడ్డి పరామర్శించి వృత్తి తో పాటు ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవాలబన్నారు. జరిగిన ప్రమాదం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రాణాపాయం లేకుండా బయటపడడం అదృష్టం అన్నారు. వారితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి, టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా బాధ్యులు అక్తర్ పాషా ఉన్నారు..

# అంబేద్కర్ స్ఫూర్తితోనే పనిచేస్తాం.. చంద్రశేఖర్

**-డాక్టర్ అంబేద్కర్ సమ్మాన్ అభియాన్'పై బీజేపీ వర్క్‌షాప్‌ను నిర్వహించింది**



**డోర్నకల్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**
డోర్నకల్ మండల కేంద్రంలోని జైన్ భవన్ నందు బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోతు దేవ సింగ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సమ్మాన్ అభియాన్ సెమినార్ నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సంఘటన్ చంద్రశేఖర్ జి పాల్గొన్నారు. మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 2025 ఏప్రిల్ 13,నుండి 25 వరకు 'భారతరత్నడాభీమ్ రావు అంబేద్కర్ సమ్మాన్ అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా ఒకప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం డా. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని,ఆయనజీవితం,సాంఘిక న్యాయంకోసం చేసినకృషి,భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయనపాత్రను ప్రజలకు పరిచయం చేయడంలక్ష్యంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ పోషించిన కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడంలో వారికి సహాయం చేయడానికి పార్టీ కార్యకర్తలను ఆర్థికంగా బలహీన వర్గాలు సమాజంలోని ఇతర పేద వ్యక్తులతో కనెక్ట్ అవ్వాలని ఆయన కోరారు.డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించి, వెన్నుపోటు పొడిచిందని చంద్రశేఖర్ జి ఆరోపించారు. డాక్టర్ అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడంలో బిజెపి పాత్రను ఆయన నొక్కి చెప్పారు. డాక్టర్ అంబేద్కర్ దార్శనికత, రచనలను ప్రచారం చేయడానికి మోడీ ప్రభుత్వం న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ జాతీయ స్మారక చిహ్నంతో సహా 'పంచతీర్థం'ను అభివృద్ధి చేసిందని ఆయన చెప్పారు. బాబా సాహెబ్ బలహీన వర్గాలు, అణచివేతకు గురైన నిర్లక్ష్యం చేయబడిన అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. మహిళలు, ఎస్సీ, ఓబీసీలు ఇతరుల హక్కులను నిర్ధారించడానికి బాబా సాహెబ్ చేసిన కృషిని ఆయన హైలైట్ చేశారు. రాజ్యాంగంలోని 106 సవరణలలో 75 సవరణలను కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం చేపట్టిందని చంద్రశేఖర్ జి అన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ వల్లపు వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు వద్దిరాజురామచంద్ర రావు, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య సంగీత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ వ్యాస్, మండల అధ్యక్షుడు గణేష్ నాయక్, కాపరబోయిన సత్యనారాయణ, బిజెపి పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు రెహమాన్, రాయల రాంబాబు, బాసాని నాగేశ్వరావు, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేవుని గుట్ట తండాలో ఘనంగా అన్నప్రాసన, ఈసీసీఈ డే వేడుకలు



**దేవరుప్పుల ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):-**
మండలంలోని దేవునిగుట్ట తండా అంగన్వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాసన కార్యక్రమం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎంపీపీఎస్ స్కూల్ సిబ్బంది పాల్గొని మాట్లాడుతూ.. 0-6 నెలల వయస్సులో తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఇతర ఫుడ్ పెట్టడం హానికరం కావచ్చని తెలిపారు. ఈసీసీఈ డే సందర్భంగా 0-8 ఏళ్ల పిల్లల బాల్య అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ఈ వయస్సులో పిల్లల సామాజిక, భావోద్వేగ, మానసిక, శారీరక, సృజనాత్మక అభివృద్ధి వేగంగా జరుగుతుందని, సరైన దశలో సరైన మార్గనిర్దేశన ఇవ్వడం వల్ల వారు విద్యను ఆసక్తిగా అంగీకరించగలరని పేర్కొన్నారు. బాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను ప్రాముఖ్యతగా వివరించారు. అనంతరం చిన్నారులకు పోషకాహారపదార్థాలను అందజేశారు.

# నాలల పూడికతీత ప్రణాళిక బద్ధంగా చేపట్టిండి

**-నగర మేయర్ గుండు సుధారాణి - ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**
మహా నగరం వరద ముంపుకు గురికాకుండా నాలల పూడికతీత ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో వర్షాకాలంలో మహా నగరం వరద ముంపుకు గురికాకుండా నివారణ నిమిత్తం ముందస్తుగా చేపట్టాల్సిన నాలాల పూడికతీత తదితర చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలోని అన్ని డివిజన్లలో ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రధాన నాలాలు పరిశీలించి పూడికతీత కొరకు ప్రతిపాదనలు సమర్పించిన మేరకు, గ్రేటర్ వరంగల్ లోని నగరంలోని వడ్డెపల్లి, భద్రకాళి, నయింనగర్, బొందివాగు, శాఖరాశి కుంటా ప్రధాన నాలాల తో పాటు 33 ప్రధాన నాలాలు, యూటీ లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ ల పూడికతీత పనుల వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి వర్షాకాలం ప్రారంభం కాకముందే ఆయా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈఈ లు శ్రీనివాసరావు, రవి కుమార్, సంతోష్ బాబు, మాధవి, డీఈ లు రాజ్ కుమార్, రంగారావు, సారంగం, కార్తీక్ రెడ్డి, ముజమ్మిల్, ఏఈ లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ..



**భీమదేవరపల్లి,ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**
మండల కేంద్రంలోనీ భరత మాత మండల సమాఖ్య భవ నంలో జేఏసీ, మహిళా సంఘా ల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పోరు యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 21న మాణిక్యపూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర జరుగనున్నందున శనివారం వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరు కానున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు దళిత బహుజన సంఘాలు, డ్రగ్స్ నిర్మూలన కోరుకునే ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోరు యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎస్సై సాయిబాబు, ఎంఈఓ సునీత, డిపిఎం ప్రవీణ్ కుమార్, ఏపిఓ దేవానందం, డాక్టర్ సుధాకర్, డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కోఆర్డినేటర్ చెప్యాల ప్రకాష్, ఉప్పుల కుమారస్వామి, ఎండి షబానా, మేకల వీరన్న యాదవ్, లక్ష్మణ్ గౌడ్, దండు లక్ష్మి, రజిత, ఎర్ర కార్తీక్, వేముల జగదీష్, గాండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిద్దాం!

**-రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేద్దాం**

**-వరంగల్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని**

**-ప్రతి గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ..**

**-జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నా సిందె రామోజీ..**



**కొడకండ్ల రూరల్,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి ):** ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం పరిధిలో ఉన్న లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, పెద్దబాయి తండా, మొండ్రాయి,చేరువుముందు తండా, గిర్ని తండా, మైదం చెరువు తండా,కేజీ తండా,రామేశ్వరం గ్రామాలలో ఉన్న బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమై వరంగల్ బహిరంగ సభా పోస్టర్ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిందె రామోజీ రావు, జీసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాములు,మాజీ ఎంపీపీ జ్యోతి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకే తెలంగాణ సాధన, అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేసిందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గత పదేళ్ల బీఆర్ఎస్, కేసీఆర్ పాలనలో జరిగాయని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నిర్వహిస్తున్న రజోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలాగే ఈ నెల 21 తేదిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి లోని భాషారత్ గార్డెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహించబోతున్నామని కావున ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున యువతి ,యువకులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎస్ వైస్ చైర్మెన్ మేటి సోమం ములు, మాజీ రైతు కో-ఆడినేటర్ దికొండ వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ జ్యోతి, గ్రామ ఇంచార్జిలు , కృష్ణమూర్తి, డి రమేష్, మాగ్య, డి మహేష్, బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో-ఆడినేటర్ దేశగాని సతీష్ గౌడ్, యూత్ నాయకులు రణధీర్, ప్రవీణ్, అశోక్, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, ఉప్పసర్పంచ్ లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దీక్షకు సంఘీభావం తెలిపిన తెలంగాణ కాలనీ వాసులు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద గత ఆరు రోజులుగా వరంగల్ తూర్పు జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ చేస్తున్న ఈ దీక్షకు నగరంలోని 42వ డివిజన్ పరిధి రంగశాయిపేట తెలంగాణ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెద్ది ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి శ్రీనాథ్ లు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజాభివృద్ధికి పాటుపడే జర్నలిస్టులకు ప్రభుత్వం సరైన గుర్తింపు నివ్వాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు స్పష్టమైన హామీని ఇచ్చి వారి డిమాండ్ ను నెరవేర్చాలని అన్నారు. కార్యక్రమంలో పలు రాజకీయ, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా చిదురాల స్వరూప ఎన్నిక

**భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి**



భీమదేవరపల్లి మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు గా చిదురాల స్వరూప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రోజున హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ వరంగల్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా ఐదవ సారి చిదురాలస్వరూప ఉపాధ్యక్షురాలుగా బొక్కల స్రవంతి, మండల మహిళా విభాగ ప్రధాన కార్యదర్శిగా ఉప్పులూరి సుహాసిని,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గాదపాక శారద, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా అంబాల మంజుల,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని హుస్నాబాద్ నియోజకవర్గం, అన్ని గ్రామాల్లోని బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలను తెలియపరుస్తానని రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా నాయకులు ఎంపికైన వారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు.

# బొల్లికుంటలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-ముఖ్యఅతిథిగా హాజరైన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. రైతులతో కలిసి కొబ్బరికాయ కొట్టి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన సన్న, లావు వడ్లకు క్వింటాలుకు రూ. 2320 మద్దతు ధర అందిస్తామని, సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ అదనంగా ఉంటుందని అని రైతులతో ముచ్చటించి, రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బాలపడుతున్నారని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తుందని, పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పంతో పథకాన్ని ప్రవేశ పెట్టిందని, రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాల్మన్, కార్పొరేటర్ గద్దె బాబు, ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్, వైస్ చైర్మన్ సోల్తి భూమాత, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు పసునూరి శ్రావణ్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ చెయ్యాలని మంత్రి కి వినతి పత్రం అందించిన సొసైటీ చైర్మన్

**-మూల మధుకర్ రెడ్డి**

**బయ్యారం, ఏప్రిల్ 19. ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామాల మధ్యలో ఉన్న ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇచ్చిన సిఫారస్ లేఖను రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి శనివారం బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 62 లో సుమారు 4.33 గుంటల విస్తీర్ణం గల ఊరకుంట చెరువును పూడిక తీయడం వల్ల గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి మంచి నీటి కొరతా తీరుతుందని,మత్స్యకారులకు చాపల పెంపకానికి అనువుగా ఉంటుందని, సుందరీకరణ పనులు చేయటం వల్ల గ్రామాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే ఊరకుంట చెరువు చుట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వలన వృద్ధులకు,అనారోగ్య సమస్యలు ఉన్నవారికి, గ్రామస్తులకు వాకింగ్ చేయుటకు అందుబాటులో ఉంటుందని,త్వరలో నేషనల్ హైవే నిర్మాణ పనులు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఆదివారం నిర్వహించుకునే సంతను కూడా వాకింగ్ ట్రాక్ పై నిర్వహించుకోవచ్చని, ఊరకుంట చెరువు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవచ్చని మంత్రి కి వివరించారు. మంత్రి కూడా సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



## ఈదురుగాలులతో కూలిన చెట్లు, విరిగిన కరెంటు స్తంభాలు, ఇండ్లు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి.** ..మండలంలో శనివారం ఈదురు గాలులతో పలు ఇండ్లతో పాటు మామిడి తోటలు, కరెంటు స్తంభాలు నేలమట్టమ య్యాయి, కొత్త కొండలు మొక్కజొన్న రైతు లు తీవ్రంగా నష్ట పోయినట్లు సమాచా రం. మండల లోని చంటయ్యపల్లి, కొత్తకొండ, గట్ల నర్సింగాపూర్ ,ముత్తారం తదితర గ్రా మాల లో రేకుల ఇల్లు , కరెంటు స్తంభాలు విరిగి పోయి ఈదురు గాలులతో నష్టం వా టిల్లిందని మామిడి చెట్లు నేలరాలాయి ప్రభు త్వం నష్టపోయిన పేద కుటుంబాలను , రైతులను ఆదుకోవాలని బాధితులు కోరా రు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలను ప్రభుత్వం వేగవంతంగా సర్వే నిర్వహించి నష్టపరి హా రం అందించి బాధిత కుటుంబాల ను ఆదుకో వాలని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రసన్న, ఈసీసీఈ డే వేడుకలు



**దేవరుప్పుల ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసన్న ఈసీసీఈ డే (%ఝుతీశ్రీఎ జష్ట్రఱశ్రీనష్ట్రశీశీన ఝుతీవ ఖఅన జునబఝ్ఱశీఅ ఖుఎ%) వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం లలిత, సిబ్బంది జీవన్, ఏడబ్ల్యూటి రజిత, విజయ, ఆశ, సునిత, ఆశ వర్కర్లు హాజరై మాట్లాడుతూ.. 0-6 నెలల శిశువులకు మాత్రమే తల్లి పాలు ఇవ్వాలని, ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని వివరించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో పంపిణీ చేసే బాలామృతం పౌడర్‌ను తినే సమయంలో మోతాదును జాగ్రత్తగా పాటించాలని సూచించారు. 0-8 ఏళ్ల పిల్లల అభివృద్ధికి సంబంధించిన విషయాలను వివరించారు. ఈ దశలో వినడం ద్వారా పిల్లలు సులభంగా నేర్చుకుంటారని, సామాజిక, శారీరక, మానసిక, భావాత్మక, సృజనాత్మక అభివృద్ధి ఈ వయస్సులో జరిగే ముఖ్యమైన అంశాలుగా గుర్తించాలన్నారు. పిల్లలు కష్టంగా అనిపించకుండా, సరళంగా విద్యను అర్థం చేసుకునేలా పిసిసిఈ కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు.

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్**



**పాలకుర్తి ఏప్రిల్19/ప్రజా జ్యోతి /**
నియోజకవర్గంలోని చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో పబ్బారి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో 21న బృందావన్ గార్డెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తు న్నారని శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాలకు పోస్టర్ లను పంపించడం జరిగినది. ఈ సందర్భంగా పసునూరి నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని చదువుకున్న యువతి యువకులకు వారి కుటుంబాన్ని పోషించడానికి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పబ్బారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న మహా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని యువతీ యువకులు మాహజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. 100 కంపెనీలలో 5000 ఉద్యోగాలు కల్పిస్తారని కనీస వేతనం 15000 ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసి, డిప్లమా అర్వతతో 18 సంవత్సరాల పైబడిన యువతి యువకులు అర్హులని తెలిపారు. మహా జాబ్ మేళాలో నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొని ఉపాధిని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస రావు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కటారి పాపారావు, ఇమ్మడి ప్రకాష్, భానోత్ మహేందర్ నాయక్, తాడం రవి, జోగు గోపి, గర్వందుల మల్లేష్, లకావల సురేష్ నాయక్, కోల నారాయణ, లాకవాత్ వెంకట్ నాయక్, పసుల వెంకట్, రాజ్ కమల్, పోశాల వెంకన్న, ఉరుముడ్ల నర్సిరెడ్డి, నల్లపు అశోక్, రాజు, షీలా లింగయ్య, సోమయ్య, చింతకింది ఉపేందర్, ము, మురళీరావు, రవీందర్, కత్తి సైదులు, చెరుకు రాములు, భీమన్న, దేవన్న, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కార్పొరేటర్




**హసన్ పర్తి, ఏప్రిల్-19 (ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండల కేంద్రం లో పి యం శ్రీ జడ్పిహెచ్ఎస్ (బాలికలు)ప్రభుత్వ పాఠశాలని సందర్శించి బడి ప్రాంగణాన్ని పరిశీలన చేసిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్. అనంతరం బడి బాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నంశెట్టి సుమాదేవి మాట్లాడుతూ చూడగానే ఆహ్లాదకరమైన వాతావరణం నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందాన్ని కలిగి ఉండి ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఉన్న అపోహాలను పటాపంచలు చేస్తుంది. పాఠశాల అని హసన్పర్తి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పథకం పీఎంశ్రీ కి ఎంపికై తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతుంది. హసన్పర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల 100% ఉత్తీర్ణతతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తరగతి గ్రంథాలయాలతో పాటు అత్యాధునికమైన అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబొరేటరీ ఇంటరాక్టు ప్లాట్ ప్యానల్స్ తో బోధన ప్రతి విద్యార్థి మొబైల్ ట్యాబ్ ను ఉపయోగించడం ద్వారా విద్యను అర్జించడం ఇన్ని ఆధునిక సౌకర్యాలు ఏ పాఠశాలలో ఉండవు అని విశాలమైన పాఠశాల క్రీడా ప్రాంగణంలో సెల్ఫ్ డిఫెన్స్ అనేక క్రీడలలో తర్ఫీదుతో విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా జాతీయ స్థాయి క్రీడా రంగంలో కూడా రాణించడం జరుగుతుందని విద్యార్థులచే నిర్వహించబడుతున్న కిచెన్ గార్డెన్ విశాలమైన తరగతులు వివిధ స్కాలర్షిప్ల కోసం కోచింగ్ అన్ని రకాల సౌకర్యాలతో హసన్పర్తి జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందని వారు మాట్లాడుతు విద్యార్థుల బంగారు భవిష్యత్ క్కె పిఎంశ్రీ పాఠశాలలో చదవుకోవాలని వారు కోరారు.

## పేదవాడి భూ సమస్యలు పరిష్కరించేలా తీసుకొచ్చిన చట్టమే భూభారతి




**- వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు**

**ములుగు జిల్లా ప్రతినిది . (ప్రజా జ్యోతి):**
పేదవాడి భూ సమస్యలు పరిష్కరించేలా తీసుకొచ్చిన చట్టమే భూభారతి అని వెంకటాపూర్ మండల తహశీల్దార్ గిరిబాబు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం భూభారతి రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గిరిబాబు మాట్లాడుతూ. .మోకాపై ఉండి దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశ్యంతో భూ భారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కోసం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. 2025 భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కలిగి ఉండాలని సూచించారు. నూతన చట్టంలో 14 రకాల వెసులుబాట్లను పొందుపరచడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈచట్టంపై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాన్ని సందర్శించి వివరాలను పరిశీలించిన అనంతరం రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటుచేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా తహసిల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ లకు అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరు కూడా మధ్యవర్తులు దళారులతో మోసపోవద్దని సూచించారు. ఈ సందర్భంగా రామానుజాపూర్ గ్రామంలో 429 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, చైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## జిలకర బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కడియం కావ్య

**రాయపర్తి ,ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి.**
రాయపర్తి మండలం, కొండాపురం గ్రామానికి చెందిన ఎంపీ కడియం కావ్య సమీప బంధువు జిలకర బిక్షపతి గత కొద్దిరోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా, శనివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలియజేసిన వరంగల్ లోకసభ సభ్యులు డాక్టర్ కడియం కావ్య. అనంతరం కొండాపురం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకుంలు బత్తిని రాజ్యలక్ష్మి, గత కొద్దిరోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య వెంట తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు:-ఎనగందుల మురళి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మాందాటి సుదర్శన్ రెడ్డి, మాదారపు అశోక్, ఆకుల సురేందర్ రావు, ఎండి నయీమ్, ఎండి ఖదీర్, సోమేశ్వర్, మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ జిన్నాలచ్చయ్యను పరామర్శించిన నేతలు

**మరిపెడ,ఏప్రిల్19(ప్రజజ్యోతి)**
మరిపెడ మండలం నవ తెలంగాణ సీనియర్ జర్నలిస్టు జిన్నా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగ ఆయనను అబ్బాయి పాలెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, శనివారం పరామర్శించారు. లచ్చయ్య ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కోరారు. వారి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామపంచాయతీ సిబ్బంది అల్వాల యాదగిరి, జినక వెంకన్న, గ్రామస్తులు జినక ఉపేందర్, జినక ప్రమోద్, ఉన్నారు.

**- సిపిఐ (ఎం) నేతల పరామర్శ....**
రిపోర్టర్ జిన్న లచ్చయ్యను సిపిఐ(ఎం) మండల పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ లు శనివారం పరామర్శించారు. వారి వెంట గ్రామ సిపిఐ(ఎం) ఎర్ర వెంకన్న ఉన్నారు.

**- జె పి ఎస్ యూనియన్ కార్యదర్శి రామోజీ పరామర్శ..**
సీనియర్ జర్నలిస్టు జిన్న లచ్చన్న రోడ్డు ప్రమాదానికి గురికాగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను జూనియర్ పంచాయతీ కార్యదర్శి యూనియన్ కార్యదర్శి గుగులోతు రామోజీ మర్యాదపూ ర్వక ంగా కలిసి శనివారం పరామర్శించారు. వెంట ఎంపీడీవో ఆఫీస్ కం ప్యూటర్ ఆపరేటర్ మునీర్ పాషా, కారోబార్ యాదగిరి ఉన్నారు.



# ప్రజల కోపానికి గురవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి**

**మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి.**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి.**

హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గద్దె దించేలా ప్రజలు మండిపడుతున్నారని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేయని దిశలో బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభవేడుకలను నిర్వహించేందుకు ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారీ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభా కార్యక్రమానికి పార్టీ అధినేత కేసిఆర్ రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది తరలి వచ్చే సభకు వచ్చే ప్రజలకు 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ బాటిలను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా సభకు తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ,కేసీఆర్ ఇచ్చినట్లు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందించడంలో పూర్తిగా విఫలమైందని ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించేం దుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కాలంలోనే ప్రజలు విసుకు చెందుతున్నారని , సభలో కేసీఆర్ మాటలు వినేందుకు ప్రజలు ఎంతో ఆసక్తితో ఉన్నారని, బిఆర్ఎస్ కార్యకర్తలకు రజతోత్సవ సభ అయితే ప్రజలకు ప్రజా వ్యతిరేక ప్రభుత్వ సభ అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పడగొట్టడం బిఆర్ఎస్ పార్టీకి లేదని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సతీష్ బాబు ,గాదె కిషోర్ , ఎమ్మెల్సీ రవీందర్రావు, నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, రాకేష్ రెడ్డి, చింతం సదానందం, పాలకుర్తి గోపి ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రజతోత్సవ సభతో ప్రభుత్వ పతనం ప్రారంభం



**కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి**

ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం మొదలు కానుందని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2001 ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీ నేడు బిఆర్ఎస్ పార్టీగా మారి 25 సంవత్సరాల రజతోత్సవ సభను ఏర్పాటు చేసుకునేందుకు 1500 ఎకరాల విస్తీర్ణంలో సభను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రభుత్వం పై ప్రజల్లో ఇప్పటికె వ్యతిరేకత మొదలైందని సంవత్సరం కాకముందే ప్రజలు ప్రభుత్వంపై కసితో వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. రజతోత్సవ సభ కంటే ప్రజా వ్యతిరేక ప్రభుత్వ సభ అంటేనే బాగుంటుందని అన్నారు. సభ నిర్వహణకు రైతులు స్థలాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఈ నెల 27న జరిగే సభకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఉదయం 5 గంటల నుండి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభతోనే ప్రభుత్వ పతనం మొదలవడం ఖాయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవ రెడ్డి, రాకేష్ రెడ్డి, సదానందం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన భూ చట్టంతోనే భూ సమస్యలు పరిష్కారం.





**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి.**

హనుమకొండ వడ్డేపల్లి సమీపంలోని వీ ఆర్ బాంక్వెట్ హాల్ లో హనుమకొండ మండల స్థాయి భూభారతి చట్టం, రైతుల చుట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొని మాట్లాడారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీనుకువచ్చిందన్నారు. 26డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేస్తుండగా సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కరించేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు, పాల్గొన్నారు.



# మహిళా హోంగార్డ్ ను సత్కరించిన సిపి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి**

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హోం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ కుసూచించారు. ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.